# నేడు రామన్న పర్యటన

పలు శుభకార్యాలకు హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



హరిదాస్‌నగర్‌లో ప్రారంభానికి సిద్ధమైన పెట్రోలు బంకు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో సోషల్ మీడియా కార్యకర్త సాయిగౌడ్ వివాహ వేడుకకు హాజరవుతారు. 11.30 గంటలకు రెడ్డి సంఘం మండలాధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డి నివాసంలో శుభకార్యానికి, మధ్యాహ్నం 12గంటలకు ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ చీటిలక్ష్మణ్‌రావు (హరిదాస్‌నగర్) గృహప్రవేశానికి హాజరుకానున్నారు. అదే గ్రామంలో దళితబంధు పథకం కింద హరిదాస్‌నగర్ దళితులు ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును 12.30 గంటలకు ప్రారంభించనున్నారు. ముస్తాబాద్ మండల కేంద్రానికి చేరుకుంటారు. ఒంటి గంటకు అయ్యప్ప ఆలయంలో జరిగే పడిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30 గంటలకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ యూత్ నాయకుడు గుణశేఖర్ సోదరి వివాహానికి హాజరుకానున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు గంభీరావుపేట మండల కేంద్రానికి చేరుకుంటారు. శ్రీగాధలో పార్టీ సీనియర్ నాయకుడు మాణిక్‌రావు, చొక్కారావు కుటుంబ సభ్యులు, 3.30కు మండల కేంద్రంలోని ఎంపీటీసీ దేవేందర్, పార్టీ పట్టణాధ్యక్షుడు వెంకట్‌యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. సాయంత్రం 5గంటలకు హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు.

# కల్లు పోసి.. సారెపెట్టి

బద్ది పోచమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు

రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ బద్ది పోచమ్మకు మంగళవారం భక్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. భక్తి శ్రద్ధలతో డప్పుచప్పుళ్ల మధ్య నృత్యం చేస్తూ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి కల్లు పోసి, సారెపెట్టి బోనాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అనుబంధ దేవాలయ పర్యవేక్షకుడు హరిహరనాథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**- వేములవాడ టౌన్, డిసెంబర్ 26**


బోనం సమర్పించేందుకు క్యూలో బారులు తీరిన భక్తులు

# రేపటి నుంచే గ్రామ సభలు

- జిల్లాలోని గ్రామాలు, మున్సిపాలిటీల్లో నిర్వహణ
- మండలానికి రెండు బృందాలు
- ఒక్కో బృందం రోజుకు రెండు సభలకు హాజరు
- ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్
- ఐదు పథకాలకు దరఖాస్తుల స్వీకరణ
- రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి దరఖాస్తు నమూనా
- గ్రామ, వార్డు సభల నిర్వహణకు నిధులు
- నేడు కరీంనగర్‌లో ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష
- హాజరు కానున్న మరో మంత్రి పొన్నం, ఉమ్మడి జిల్లా అధికారులు



**రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6 వరకు ప్రజా పాలన పేరిట గ్రామ సభలు నిర్వహిస్తున్నది. ఆరు గ్యారెంటీలను అమలు కోసం లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు యంత్రాంగం అంతా సిద్ధం చేసింది. ఒక్కో మండలానికి తహసీల్దార్, ఎంపీడీవోతో రెండు బృందాలను ఏర్పాటు చేసింది. ప్రతి సభలో ఐదు పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించనున్నది. గ్రామ సభల పర్యవేక్షణకు నియోజకవర్గం, మండల, మున్సిపాలిటీలకు ఇన్‌చార్జి అధికారులను నియమించడంతోపాటు గ్రామ, వార్డు, డివిజన్ సభల నిర్వహణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.**

కరీంనగర్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ) : ఆరు గ్యారెంటీల అమలు కోసం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6 వరకు గ్రామ సభలు నిర్వహించాలని అధికారులను ఆదేశించింది. ఈ మేరకు జిల్లాలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతి మండలానికి తహసీల్దార్, ఎంపీడీవోల నేతృత్వంలో రెండు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాల అధికారులు ప్రతి రోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక గ్రామ సభలో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మరో గ్రామ సభకు వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తారు.

### ఐదు పథకాలకు దరఖాస్తులు

ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇది వరకే కల్పించింది. ఇప్పుడు ప్రతి నెలా ₹2500 ఆర్థిక సహాయం, ₹500కే వంట గ్యాస్ సదుపాయం, రైతు భరోసా పథకం కింద రైతులకు ఏటా ₹15 వేల పెట్టుబడి, వ్యవసాయ కూలీలకు ఏడాదికి ₹12 వేల సహాయం, గృహజ్యోతి పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు ₹5 లక్షల ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇక చేయూత పథకం కింద నెలకు ₹4 వేల పింఛన్ కోసం కూడా దరఖాస్తులు స్వీకరిస్తారు.

### గ్రామ సభలకు ఏర్పాట్లు

గ్రామ సభల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసింది. ప్రతి గ్రామ, డివిజన్, వార్డు సభలకు ₹10 వేల చొప్పున కేటాయించింది. ఈ నిధులతో దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించింది. ప్రతి గ్రామ, వార్డు సభల్లో వంద నివాస గృహాలకు ఒకటి చొప్పున దరఖాస్తులు స్వీకరించే కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. దరఖాస్తుదారులు ఇబ్బందులు పడకుండా రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి దరఖాస్తు ఫారం రూపొందించిన ప్రభుత్వం ఇప్పటికే కలెక్టర్లకు పంపించింది. వీటిని ఈ నెల 27 వరకు ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల వార్డులకు చేరేలా చూడాలని, ఈ నేపథ్యంలో దరఖాస్తుదారులు ముందుగా పూరించుకుని గ్రామ సభకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. గ్రామ, వార్డు స్థాయిలో జరిగే సభలకు ఒక రోజు ముందు దండోరా వేయించాలని ఆదేశాలు జారీ చేసింది. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన మహిళల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, భారీ సంఖ్యలో దరఖాస్తులు ఉన్నట్లయితే టోకెన్ విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించింది. గ్రామ సభలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులను కూడా ఏర్పాటు చేస్తున్నారు. తాగు నీరు, నీడ కోసం టెంట్లు, క్యూ లైన్ల కోసం బారికేడ్లు వంటి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభలకు గ్యారెంటీ అమలుతో సంబంధం ఉన్న అన్ని శాఖల అధికారులు కూడా హాజరు కావాలని ప్రభుత్వం ఆదేశించింది. అలాగే, తమ దరఖాస్తుతోపాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జిరాక్స్ ప్రతులను తప్పని సరిగా జత చేయాలని ప్రభుత్వం సూచిస్తున్నది. కాగా, స్వీకరించిన దరఖాస్తులను ఏ రోజుకారోజు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌లో అధికారులు నమోదు చేయనున్నారు.




### ఎక్కడ ఎన్ని కౌంటర్లు

గ్రామాలు, పట్టణాల్లో నివాస గృహాలకు అనుగుణంగా దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో గ్రామంలో 2 నుంచి 7 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు.

### నేడు మంత్రుల సమీక్ష

ప్రజా పాలన గ్రామ సభల ఏర్పాట్లు, నిర్వహణపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితోపాటు జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్షించనున్నారు. ఉదయం 11 గంటలకు కరీంనగర్ కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ఈ సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఇన్‌చార్జి మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మొదటిసారిగా జిల్లాకు విచ్చేస్తున్నారు. అలాగే, మరో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా మొదటి సారిగా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.


దివ్యాంగుడితో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

# ప్రజల వద్దకే పాలన

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్, డిసెంబర్ 26 : ప్రజల వద్దకే పాలన అనే ఉద్దేశంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 28 నుంచి 'ప్రజా పాలన' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. కథ లాపూర్ మండలం సిరికొండ, తక్కళ్లపెల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన కృతజ్ఞతా సభ ర్యాలీ నిర్వహించారు. అన్ని వాడల్లో తిరుగుతూ తన గెలుపునకు కృషి చేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిరికొండ, తక్కళ్లపెల్లి బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-AII

**HOUSE FOR SALE**



★ **HYD-Begumpet, Shyamlal Building** Nr. HPS, New Individual Semi-Commercial House Sale, 200 Sq.y., G+4 Floors & Floor-wise also Sale after completion Rent 3L p.m. for total Building. Ph: 9032015898, Owner.
NT-313090

**CHANGE OF NAME**

★ **I, VANGAPELLI LATHA, D/o. Mondaiah,** R/o. 1-39, Adivipadira, Veernapally, Rajanna Sircilla, TS, have Changed My Name as NIDHANAM MAMATHA, W/o. Babu.
NT-324494

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194


హుస్నాబాద్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

# బీఆర్ఎస్ శ్రేణులు అధైర్యపడొద్దు

- మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

చిగురుమామిడి, డిసెంబర్ 26: బీఆర్ఎస్ శ్రేణులు అధైర్య పడద్దని, రాబోయే భవిష్యత్తు మనదేనని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హుస్నాబాద్‌లో మంగళవారం నిర్వహించిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, పార్టీ శ్రేణులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, నాయకులు పెనుకుల తిరుపతి, బెజ్జంకి రాంబాబు, ఎస్కే షిరాజ్, అందె పోచయ్య, కంది రాజశేఖర్‌రెడ్డి, అనుమాండ్ల సత్యనారాయణ, నాగెల్లి రాజిరెడ్డి, దుడ్డెల లక్ష్మీనారాయణ, సదానందం, కిష్టయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# నేడే సింగరేణి పోరు

- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల దాకా పోలింగ్
- ఓటింగ్ అనంతరం కౌంటింగ్.. ఫలితాల ప్రకటన
- ఓటు వేయనున్న 39,773 మంది కార్మికులు
- బరిలో 13 కార్మిక సంఘాలు
- పూర్తయిన ఏర్పాట్లు


ఎన్నికల సామగ్రిని సరిచూసుకుంటున్న సిబ్బంది

గోదావరిఖని, డిసెంబర్ 26: నేటి సింగరేణి కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగనుండగా, యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. పోలింగ్ ముగిసిన అనంతరం కౌంటింగ్ ప్రక్రియ కొనసాగనున్నది. ఆ వెంటే ఫలితాలు ప్రకటించనుండగా, పోలింగ్ రోజును సింగరేణి యాజమాన్యం హాలిడేగా ప్రకటించింది. కాగా, మొత్తం 11 ఏరియాల పరిధిలో 13 సంఘాలు పోటీలో ఉండగా, 39,773 మంది కార్మికులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అధికారులు 84 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రామగుండం -1లో 11 పోలింగ్ కేంద్రాల్లో 5384 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఆర్జీ-2లో 6 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా వీటిలో 3556 కార్మికులు, ఆర్జీ-3లో 6 పోలింగ్ కేంద్రాల్లో 3884 మంది కార్మికులు ఓటు వేయనున్నారు. ఆర్జీ-1లోని 1వ నంబర్ పోలింగ్ బూత్ జీడీకే-1,3 గనులకు సంబంధించి 440 మంది, 2వ బూత్ ఫిట్ ఆఫీసులో 557 మంది, 3వ బూత్ సర్వే ఆఫీస్ జీడీకే2లో 780 మంది, 2ఏ బూత్‌లో 451 మంది, ఓసీపీ-5 కాన్ఫరెన్స్ హాల్‌లో 371 మంది సేఫ్టీ ఆఫీసర్ రూం జీడీకే-11వ గనిలో 875 మంది, ఇదే గనిలో ఏర్పాటు చేసిన మరో పోలింగ్ బూత్‌లో 893 మంది ఏరియా వర్క్ షాపు ఆఫీసులో 182 మంది, ఏరియా హాస్పిటల్ల 222 మంది, సివిల్ డిపార్ట్‌మెంట్‌లో 581 మందిరెస్క్యూ స్టేషన్‌లో 32 మంది, మొత్తం 5384 మంది ఓటు వేయనున్నారు. ఆర్జీ-2లో 7 ఎలీపీలో 66 మంది వకీల్‌పల్లిలో 865 మంది ఓసీపీ-3 కృషి భవన్ బూత్‌లో 1081 మంది ఓసీపీ-3 ఆఫీసులో 788 మంది, సీహెచ్‌పీ రెస్ట్ సెంటర్‌లో 298 మంది, లెక్చరర్ హాల్‌లో 458 మంది మొత్తం 3556 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆర్జీ-3 రీడింగ్ రూమ్ ఎస్ అండ్‌పీసీలో 299 మంది, ఓసీపీ-1 సైటాఫీసులో 541 మంది, ఓసీపీ-1 కాన్ఫరెన్స్‌లో 531 మంది, ఓసీపీ-2 మినీ క్యాంటీన్‌లో 859 మంది, ఏఎల్‌పీ బూత్‌లో 810 మంది ఇదే గనిలో ఏర్పాటు చేసిన మరో బూత్‌లో 844 మంది మొత్తం 3884 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

### ఖనిలో ఎన్నికల కౌంటింగ్

సింగరేణి ఆర్జీ-1,2,3కు సంబంధించి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను గోదావరిఖని ఆర్జీ-1 కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆర్జీ-1,2,3లో జరిగిన పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను కమ్యూనిటీ హాల్‌కు తరలించి అక్కడే రాత్రి 7 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# హామీలన్నీ అమలుచేయాలి

- ప్రజల పక్షాన నిలబడి కొట్లాడతాం
- పేదింటి ఆడబిడ్డల పెండ్లికి తులం బంగారం ఎప్పుడిస్తరు?
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్
- 27 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ


కల్యాణలక్ష్మి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్, డిసెంబర్ 26: కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే దాకా ప్రజల పక్షాన ఉండి పోరాడతామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం రాయికల్ పట్టణం, మండలానికి చెందిన 27 మంది కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రాయికల్ వర్తక సంఘంలో చెక్కులను పంపిణీ చేసి, మాట్లాడారు. కేసీఆర్ సర్కారు పదేండ్ల పాలనలో ఎన్నో రైతు సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. పేదింటి ఆడబిడ్డల వివాహాల కోసం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, బీడీ కార్మికులకు జీవన భృతి, కేసీఆర్ కిట్, ఆరోగ్య మహిళ, మహిళల కోసం గురుకులాలు ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్ పేదింటి ఆడబిడ్డల పెండ్లిలకు తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీని ఎప్పుడు అమలు చేస్తారని, బంగారం ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. జగిత్యాల నియోజకవర్గంలో 25 వేల మందికి బీడీ పెన్షన్ అందజేసిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదేనని చెప్పారు. తెలంగాణను కాంగ్రెస్ అప్పుల రాష్ట్రంగా చూపే ప్రయత్నం చేస్తూ, హామీలు ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్నదని మండిపడ్డారు. కుల, మత రాజకీయాలు చేస్తున్న పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అభివృద్ధి, సంక్షేమం చేసే పార్టీలను ఆదరించాలని, అప్పుడే ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితులు మారుతాయన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వేద పత్రాన్ని విడుదల చేసి రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, 2014 ముందు ఉన్న పరిస్థితిని కండ్లకుకట్టినట్లు చూపించారన్నారు. ప్రతి గ్రామం, వార్డులు, పట్టణాల్లో జరిగే ప్రజా పాలన సభలో ప్రతి బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ప్రజల పక్షాన ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, ఏఎంసీ చైర్మన్ రాణి సాయికుమార్, వైస్ చైర్మన్ రమాదేవి, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ గన్నె రాజిరెడ్డి, రాయికల్ పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇంతియాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి రాజేశ్, ఉప అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, సర్పంచులు ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు ముఖీద్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# ఆ అంధుడికి రేడియోనే నేస్తం

ఓదెల, డిసెంబర్ 26: రేడియో అప్పుడెప్పుడో విన్న పేరు. మారిన ఆధునిక కాలానికి అనుగుణంగా టీవీలు రావడంతో రేడియోలు అంతరించిపోయాయి. కానీ, ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన అంధుడు మైలేసు రవీందర్‌కు దృశ్యం.. శబ్దం రెండూ రేడియోనే.. కొంత కాలం క్రితం రెండు కళ్లూ కోల్పోయిన రవీందర్ ఇంటికే పరిమితమై, ప్రభుత్వం ఇచ్చే పింఛన్‌తో కాలం వెళ్లదీస్తున్నాడు. అయితే, అందరూ టీవీల వద్ద కాలక్షేపం చేస్తుండగా, ఇతనికి మాత్రం రేడియోనే నేస్తమైంది. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వచ్చే వార్తలను, పలు సందర్భాల్లో వచ్చే సినీ గీతాలను వింటూ కాలక్షేపం చేస్తున్నాడు.

# 14 రోజులు.. రూ.కోటీ 86 లక్షలు

వేములవాడ టౌన్, డిసెంబర్ 26: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి హుండీ ఆదాయం రూ.కోటీ 86 లక్షల 42వేల950 సమకూరిందని ఆలయ ఈవో కృష్ణప్రసాద్ వెల్లడించారు. మంగళవారం ఆలయ ఓపెన్ స్లాబ్‌పై నిర్వహించిన హుండీ లెక్కింపులో 360 గ్రాముల బంగారం, 14 కిలోల వెండి సమకూరినట్లు ఆయన చెప్పారు. ఈ ఆదాయం కేవలం 14 రోజులది మాత్రమేనని తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఏఈవోలు సంకెపల్లి హరికిషన్, జయకుమారి, ప్రతాప నవీన్, ఆలయ పర్యవేక్షకులు, రికార్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.


హుండీ లెక్కింపులో పాల్గొన్న శివరామకృష్ణ భజనమండలి సభ్యులు

# 'టీ-నేతన్న' యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- చేనేత, జౌళీశాఖ సహాయ సంచాలకుడు సాగర్

కలెక్టరేట్, డిసెంబర్ 26: మరమగ్గాలు, ఆసాముల, కార్మికులు, అనుబంధ కార్మికుల కోసం చేనేత, జౌళీశాఖ రూపొందించిన 'టీ-నేతన్న' యాప్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జౌళీశాఖ సహాయ సంచాలకుడు సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీ-నేతన్న యాప్ జియోట్యాగింగ్ కలిగి వృత్తిపై ఆధారపడిన ఆసాములు, కార్మికులు, అనుబంధ రంగాల కార్మికులు గూ గుల్ ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. సద రు యాప్‌లో నమోదు అవడం ద్వారా ప్రభుత్వ పథకాల్లో ఏదైనా సమస్యలున్నా, అందకపోయినా, ఆయా స్కీంలకు ఉన్న అర్హత తదితర వివరాలను తెలుసుకొనే అవకాశం ఉందన్నారు. అంతేకాకుం డా పథకాలతో ఏమైనా మార్పులు, చేర్పులు జరిగిన వెంటనే ఎస్ఎంఎస్ ద్వారా మెసేజ్‌లు వస్తాయని వెల్లడించారు. ప్రభుత్వ వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లు మొదలైనవి టీ-నేతన్న అప్లికేషన్‌లో నమోదైన ఆసాములకు మాత్రమే అందిస్తామన్నారు. మ రమగ్గాల ఆసాములు, కార్మికులు, అనుబంధ కార్మికులందరూ ఈనెల31లోగా నమోదు కావాలని కోరారు.